# వేతన గురువులు

**– రతన్ బాబు**

అదొక మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూలు- బడిగంట అరగంట క్రితమే మోగింది.

పిల్లలు పెంకులు ఎగిరిపోయేలా గోలగోలగా అల్లరి చేస్తున్నారు. ఉపాధ్యాయులంతా హెడ్ మాస్టారి రూమ్‌లో వున్నారు. తమ మనుమడి ముద్దు మాటల గురించి, వాళ్ళింటి కుక్క విశ్వాసం గురించి చెబుతుంటే ముచ్చటగా వింటున్నారు. పిల్లల అల్లరి మరీ పెరగడంతో యిక విధి లేక ఎవరి క్లాసులోకి వాళ్ళు సర్దుకున్నారు.

నాల్గవ తరగతి గదిలో-

క్లాసు టీచరు విశ్వనాధం గారు పిల్లలకు హాజరు వేసి కలం మూడిచి జేబులో పెట్టుకున్నారు. హాజరు పట్టీ డ్రాయరు సొరుగులో భద్రపర్చారు.

"మాస్టారూ!" అని ప్రక్క తరగతిలో చలపతి మాస్టార్ని పిలిచారు.

"ఒరేయ్, భీముడూ! అందరి దగ్గర పాఠం అప్ప జెప్పకో!" క్లాసు లీడరుకి పురమాయించి ముసిముసిగా నవ్వుకొంటూ మూడు అంగల్లో విశ్వనాధం గారి ముందు వాలారు.

"మాస్టారూ! మన కొత్త 'పే' గురించి తెలుసుకొన్నారా?" అడిగారు విశ్వనాధం గారు.

" 'పే' గురించి నా కన్నా మన అచ్యుత రామ శర్మ గారు బాగా స్టడీచేసారు. ఆయన్నిపిలుద్దాం! వుండండి!" అంటూ ప్రక్క తరగతి లోని అచ్యుత రామ శర్మ గార్ని పిలిచారు. శర్మగారి వెంట సత్యమూర్తి మాస్టారు వచ్చారు.

విశ్వనాధం మాస్టారు కుర్చీలో కూర్చున్నారు. కుర్చీ దండి మీద సత్యం మాస్టారు, టేబుల్ అంచుమీద చలపతి మాస్టారు కూర్చున్నారు.

అచ్యుత రామశర్మ నిలబడి సుద్ద ముక్క తీసుకుని డ్రాయరు మీద కొత్త 'పే' వివరణ ప్రారంభించారు.

ఒక్కొక్కరి జీతం- పాత జీతం- దాని మీద డి.ఏ. దానికి పది శాతం 'పే' కూడి అప్పుడు 'స్టేజ్' నిర్ణయం చేసి, దాని మీద పది శాతం హెచ్.ఆర్.ఏ. కట్టి రావలసిన మొత్తమెంతో తేల్చి చెప్పారు.

పిరియడు ముగిసినట్లుగా గంట మ్రోగింది.

క్రొత్త జీతాల ఆనందంతో విశ్వనాథం మాస్టారు 'ప్యూన్'ని పిలిచి అతిధులందరికీ 'టీ'లకు ఆర్డరు చేసారు. ఇక జూలై '86 నుంచి రావలసిన ఎరియర్ల లెక్కలు కట్టించుకునే కార్యక్రమంలో పడ్డారు. 'టీ'లు వచ్చాయి. అంతా 'టీ' త్రాగిన తర్వాత ఎరియర్లు రాబట్టుకోడానికి ఆఫీసులో చెల్లించవలసిన ముడుపులు గురించి-


వాళ్ళ సంఘ నాయకుల అనైక్యత గురించి-
వాళ్లలో కొందరి బ్రోకరేజి గురించి-
సుదీర్ఘమైన చర్చలలో తలమునకలై పోయారు.

* * *

రెండవ తరగతి గదిలో-

క్లాసు టీచరు రంగనాథం గారూ, ఒకటవ తరగతి సూర్యం మాస్టారు సమావేశమయ్యారు.

యిది విన్నారా? మన హెచ్.ఎమ్. గారు ఎస్.సి., బి.సి. పిల్లల దగ్గర స్కాలర్ షిప్‌లలో పది రూపాయిలు తీసుకుంటున్నాడట!" అన్నారు సూర్యం మాస్టారు. రంగనాథం మాస్టారు నవ్వారు. "మాస్టారూ! మీరు మరీ పత్తె కాలంలో వున్నారు. మీరి స్కూలుకు క్రొత్త


అధీకృత డీలర్లు: 1. గిరిజ శారీ ట్రేడర్స్, 136ఎ, వస్త్రలత, విజయవాడ; 2. సునీల్ ఎంటర్‌ప్రైజెస్, III, వస్త్రలత, విజయవాడ; 3. బాలాజీ టెక్స్‌టైల్స్,

మన హెచ్.ఎం. గురించి మీకు యింకా తెలియదు. మనవాడు 'బూనా' ఎలా కొన్నాడనుకొంటున్నారు? మధ్యాహ్న భోజన పథకంతో."

రంగనాధం మాస్టారు మరింత వుత్సాహంగా కొనసాగిస్తున్నారు, హెచ్.ఎం. గారి లంచాల లిస్టు.

"మనవాడు టి.సి. తీసుకెళ్ళే వాళ్ళ దగ్గర పది రూపాయిలు తీసుకుంటాడు. సోషల్ వెల్ ఫేర్ వాళ్ళిచ్చిన టెక్స్టు బుక్స్ అమ్ముకుంటాడు. యింకా క్రొత్త పుస్తకాలు తెచ్చేటప్పుడు వాళ్ళు నాలుగు శాతం కమీషను యిస్తారా? అందులో ఖర్చులు పోను డబ్బులు మిగులుతాయి. అయినా మన వాడు ఖర్చుల నిమిత్తం పుస్తకానికి పావలా వంతున వసూలు చేస్తాడు. స్కూలు అవసరానికి మంచి యిండెరంటు పెట్టి 'లేపాక్షి' నోట్ పుస్తకాలు తెచ్చి బయటి షాపులో బ్లాకు రేటుకు అమ్ముతాడు. మన స్కూల్లో వున్న రెండు కొబ్బరి చెట్ల కాయలు వాడింటికే పోతాయి. మీకు తెలిసో తెలియదో, మన వాడు 'ఆదర్శ ఉపాధ్యాయ' అవార్డుకి ప్రయత్నం చేస్తున్నాడట" సూర్యంగారు అందుకొచ్చారు- "అదొక్కటే తక్కువ ప్రబుద్ధుడికి" అలా- హెచ్.ఎమ్. మీద తమ అక్కసును జంటగా వెళ్ళ కక్కుకొంటున్నారు.

* * *

ఆరవ తరగతి గదిలో-

హెడ్ మాస్టారు జానకి రామయ్య గారు, సైన్సు టీచర్ రంగారెడ్డి గారూ, లెక్కల టీచరు భానుమూర్తి గారు సమావేశమయ్యారు.

"మొన్న సెంటరు క్లాసులో మండల ప్రెసిడెంటు సన్మానంలో మనఎమ్.డి.వో. కాళిదాసుస్పీచ్ విన్నారా"? అన్నారు హెచ్.ఎం. గారు.

ఆ వేళ సెంటరుకురాని రంగారెడ్డి- "ఏమంటారు, మాస్టారూ!" అడిగారు ఆత్రుతగా.



"మన వుద్యోగాలు పవిత్రమైనవట! మనం ప్రత్యక్ష దేవాళ్ళమట! మాటల్లో తేనె కురిపించాడు, మాస్టారు!"

"మాటే అంత- మరి చేతలో? రెండు చేతులా లంచాలు పట్టేస్తున్నాడు!" అన్నారు భానుమూర్తి గారు.

"మనం 'విష్' చేసినా మాడనట్టు వటిస్తాడు ఎంత అహం అనుకున్నారు, వెధవకి".

ఊరికినే అన్నారా? అల్ప బుద్ధి వాని కధిమిచ్చిన... అవి"

తమ కష్టసుఖాలు చెప్పుకోడంలో మునిగి పోయా

* * *

7వ తరగతి గదిలో-

తెలుగు పండితుడు సీతాపతి ...క కన్నా బెడ్ 'పే' మీద మూడు సంవత్సరాలుగా చేస్తు యింకా టైము స్కేలు రాలేదు. మిగిలిన వా ఆనందంగా ఎరియర్లు లెక్క కట్టుకోడం చూస్తుం ఆయనకు అసూయగా వుంటుంది. మిగిలిన ఉ ధ్యాయులంతా తనని చిన్న చూపు చూస్తున్నారనే బా మరింత కృంగదీస్తుంది.

"పిల్లలూ! మీరంతా వుదయమే నిద్రలేవాలి. త స్నానం చెయ్యాలి. హనుమాన్ చాలిసా నూటెనిమి సార్లు చదువుకోవాలి. తర్వాత సరస్వతీ స్తోత్ర చదవాలి." పురాణ కాలక్షేపం క్లాసులో చేస్తున్నారు తనకున్న భయభక్తుల్ని పిల్లల చేత మనస్సుల్లోకి యింజక్ట చేసి వెన్న పూసలు వంచే ప్రయత్నం చేస్తున్నారు. సీతాపతి మాస్టారు. పాఠం సాగుతుండగా లాంగ్ బెల్ మ్రోగింది.

కట్లు తెంచుకున్న లేగ దూడల్లా- పిల్లలూ- తమ పర్యల్ని అర్థాంతరంగా ముగించిన ఉపాధ్యాయులు రోడ్డున పడ్డారు! బడిలో ఓ (ఆ) రోజు గడిచి పోయింది.


మీ కోసమే గొప్ప బహుమతులు

| 1. మొదటిబహుమతి, నగల సెట్టు: | 2. రెండవబహుమతి | 3. మూడవబహుమతులు | 4. నాల్గవ బహుమతులు |
|---|---|---|---|
| బంగారవు నెక్లెస్, దిద్దులు, ఒకజత గాజులు, ఒక వుంగరం బరువు 65గ్రాములు, 22 క్యారెట్లు | బంగారవు గొలుసు ఒకజత లోలాకులు, బరువు 28గ్రాములు, 22 క్యారెట్లు | (రెండు): ఒక్కొక్క జత బంగారవుగాజులు, ఒక్కొక్క గాజు 10గ్రాములు, బరువు 40గ్రాములు, 22క్యారెట్లు | 21: ఒక్కొక్క జత లోలాకులు, బరువు 8గ్రాములు మొత్తం 168గ్రాములు |



ప్రతి చీరకి ఉచిత కూపన్
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందే అవకాశం

వరించి మీ గడపలోకి వస్తోంది మహాలక్ష్మి. ఆహ్వానించండి.
పొందికగా గాంధి టెక్స్ చీర కట్టుకుని మెడలో బంగారవు నెక్లెస్
చెవులకు దిద్దులూ, చేతికి గాజులూ, వేలికి వుంగరం ఇవన్నీ అలంకరించుకుని అద్దం ముందు నిల్చోండి. మీ యింట్లో వాళ్ళు మురిసిపోతారు
మీ అంద చందాల్ని చూసి. ఇంతకీ మీరు చెయ్యవలసిందల్లా యింతే
చిన్నగా బట్టల షాపుకు వెళ్ళి మీకు కావలసిన రంగుల్లో
డిజైన్లలో మీ మనసును ఆకట్టుకునే గాంధి టెక్స్ చీరల్ని కొనండి
మీరు కొనే ప్రతి చీరకీ ఒక కూపన్.
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందగల బంగారు అవకాశం
కూపన్లన్నీ జాగ్రత్తగా పెట్టుకోండి. జూన్ 30వ తేదీన పెద్దల
సమక్షంలో లక్కీ డ్రా తీస్తారు. ఆ అదృష్టం మీ యింటి గడపే
తొక్కొచ్చు అనాడు.

బంపర్ లక్కీ డ్రా
విజయవాడలో
జూన్ 30వ తేది 1989

...టవెల్లా అందం!
...టనిండా బంగారం!!

...సుభాష్ రోడ్, సికింద్రాబాద్; 4. శ్రీ సాయిబాబా టెక్స్‌టైల్స్, 27ఎ, వస్త్రభారతి, ప్రొద్దుటూరు; 5. ప్రీతి టెక్స్‌టైల్స్, చిన్న వీధి, విజయనగరం